**11. గిరిజనుల అభివృద్ధి కోసం PVTG పథకాన్ని భారత ప్రధానమంత్రి జార్కండ్ రాష్ట్రంలో ప్రారంభించారు ఈ కార్యక్రమం ద్వారా ఎన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో గిరిజన తెగలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతాయి?**
1. 17 రాష్ట్రాలు, 225 జిల్లాలు
2. 20 రాష్ట్రాలు, 220 జిల్లాలు
3. 18 రాష్ట్రాలు,220 జిల్లాలు
4. 220జిల్లాలు, 22 రాష్ట్రాలు

**12. బాలల దినోత్సవానికి సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. ప్రపంచంలో చైనా సింగపూర్ డెన్మార్క్ దేశాలు విజయవంతమైన విద్యా వ్యవస్థను కలిగి ఉన్నాయి
2. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా కాకుండా విషయాల వారీగా బోధించే పద్ధతిని సింగపూర్ ప్రవేశపెట్టింది
3. NEP-2020 కోసం కస్తూరి రంగన్ కమిటీని కేంద్రం నియమించడం జరిగింది
4. ఇండియా 2009లో మాత్రమే PISF పరీక్షల్లో పాల్గొని 74 దేశాల సరసన 72వ స్థానంలో నిలిచింది
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,3 మాత్రమే 4. పైవన్నీసరికానివి

**13. ఇటీవల మధ్యప్రదేశ్ ఎలక్షన్ బ్రాండ్ అంబాసిడర్ గా నియమితులైనటువంటి నర్మదియా ఈక్రింది వాటిలో ఏతెగకు చెందినవారు?**
1. గోండు 2. చెంచు 3. సవర 4. ఏదికాదు

**14. 31 MQ -9B రిపర్డ్రోన్లను భారత్ కు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు ఇటీవల ఏ దేశ రక్షణ మంత్రి పేర్కొన్నారు?**
1. రష్యా 2. ఇజ్రాయిల్ 3. అమెరికా 4. ఫ్రాన్స్.

**15. UNICEF ప్రకారం ప్రతి ముగ్గురు చిన్నారి పెళ్లి కూతుర్లలో ఒకరు భారత్‌కు చెందిన వారుకలరు అని పేర్కొనడం జరిగింది. భారత్‌కు సంబంధించి ఏ రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి?**
1. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్
2. మహారాష్ట్ర, కర్ణాటక 3. రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్
4. మధ్యప్రదేశ్, అస్సాం

**16. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో ( SDG-4) భాగంగా ఏ సంవత్సరం నాటికి అందరికీ నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది?**
1. 2030 2. 2035 3. 2040 4. 2045

**17. టైమ్స్ హైయర్ ఎడ్యుకేషన్ 2024 సంవత్సరం కోసం ప్రచురించిన 600 అత్యుత్తమ ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల జాబితాలో మన దేశం నుండి ప్రముఖమైన ఎన్ని విశ్వవిద్యాలయాలు ఈ జాబితాలో చోటు సంపాదించాయి?**
1. 4 2. 5 3. 6 4. 7

**18. మనదేశంలో ఏ సంవత్సరం నాటికి బాల్య వివాహాలను రూపుమాపాలి అంటే పటిష్టమైన కృషి చేయాలి అని UNICEF ప్రకటించడం జరిగింది?**
1. 2030 2. 2035 3. 2040 4. 2045

**19. సినిమాలో వినియోగించే ఫేషియల్ రి యానిమేషన్ గా పిలిచే వీడియో రీరైటింగ్ ప్రోగ్రామ్ ను ఏ సంవత్సరంలో అందుబాటులోకి తీసుకురావడం జరిగింది?**
1. 1990 2. 1994 3. 1997 4. 2002

**20. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1. 2030 నాటికి సుగంధ ద్రవ్యాల ఎగుమతి విలువ 80 వేల కోట్లకు చేరుకుంటుందని అంచనా.
2. మన దేశం నుండి ఉత్పత్తి అవుతున్న సుగంధ సుగంధ ద్రవ్యాలలో 20 శాతం విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.
3. మన దేశంలో ప్రస్తుతం 1.03 కోట్ల టన్నుల మేరకు సుగంధ ద్రవ్యాలు ఉత్పత్తి జరుగుతుంది
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ

**21. ఇటీవల మరణించినటువంటి RBI మాజీ గవర్నర్ వెంకటరమణన్‌కు సంబంధించి సరికాని అంశం?**
1. 1989–92 మధ్య ఆర్.బి.ఐ గవర్నర్ గా పని చేశారు
2. 1985–90 మధ్య ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేయడం జరిగింది
3. 1931 లో తమిళనాడు రాష్ట్రంలో జన్మించారు
4. 92సంవత్సరాల వయసులో ఈయన మరణించారు
1. 1,3 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2 మాత్రమే 4. 3,4 మాత్రమే

**22. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసినటువంటి ముసాయిదా బిల్లుకు సంబంధించి సరికాని అంశం?**
1. ఒక చైర్మన్, 14 మంది ఎక్స్ఆఫీషియో సభ్యులు, 13 మంది తాత్కాలిక సభ్యులు ఉంటారు
2. ఫార్మసీ ఆక్ట్ 1948 ను రద్దుచేసి ప్రస్తుతం ఉన్న ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ ఫార్మసీ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు
3. జాతీయ ఫార్మసీ 2023 బిల్లును త్వరలో ఏర్పాటు చేయనున్నారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**23. మనోహర్పారికర్ యువ శాస్త్రవేత్త అవార్డుకు ఇటీవల ఎవరు ఎంపికయ్యారు?**
1. ఇస్రోచైర్మన్ సోమనాథ్ 2. డా. మాధవరాజ్
3. డా.ప్రమోద్కుమార్ 4. వీరముత్తువెల్

**24. ప్రతిష్టాత్మక మిస్ యూనివర్స్ 2023 పోటీలలో రెండో రన్నరప్ గా నిలిచినటువంటి మేరయావిల్సన్ ఏ దేశానికి చెందినవారు?**
1. అమెరికా 2. ఆస్ట్రేలియా
3. అర్జెంటీనా 4. ఆఫ్ఘనిస్తాన్

**25. ఇస్రో చేపట్టనున్న చంద్రయన్-4 కు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని అంశం?**
1. చంద్రాయన్-4 ప్రాజెక్ట్‌లో చంద్రుని ఉపరితలం పైన 80 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద ల్యాండర్ దిగుతుంది
2. చంద్రాయన్- 3 లోని ల్యాండర్ దక్షిణ ధ్రువం పై సుమారు 75 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద దిగింది
3. చంద్రాయన్ 4 ప్రాజెక్టు గురించి స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ మాధవ రాజు పూణేలో వివరించారు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ

**26. నీతి అయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సదస్సుకు సంబంధించి సరికాని అంశం?**
1. నవంబర్ 20న ఈ సదస్సును విశాఖపట్నంలో నిర్వహించడం జరిగింది
2. 2030, 2047 నాటికి దేశంలో 20 నగరాలను అత్యుత్తమ నగరాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు
3. 2035 నాటికి 20 నగరాలను గ్రోత్ హాబ్లుగా తీర్చిదిద్దాలని పేర్కొనడం జరిగింది
4. నీతి అయోగ్‌ప్రత్యేక కార్యదర్శి రీతు పాల్గొన్నారు
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2,3 మాత్రమే 4. 2,3,4 మాత్రమే

**27. ఇటీవల అర్జెంటీనా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జేవియర్మిలీ పొందిన ఓట్ల శాతం?**
1. 55.77% 2. 55.7%
3. 55.57% 4. 55.9%

**28. 2023 ప్రపంచ మత్స్య దినోత్సవం యొక్క థీమ్ ఏమిటి?**
1. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్
2. సెలబ్రేటింగ్ ద వెల్త్ ఆఫ్ ఆక్వా కల్చర్ అండ్ ఫిషరీస్
3. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఫిషరీస్ అండ్డెవలప్మెంట్
4. సెలబ్రేటింగ్ ద వెల్త్ అఫ్ ఆక్వా కల్చర్ అండ్ ఫిషరీస్ డెవలప్మెంట్

**29. కోవిడ్టీకాపైన ఐసిఎంఆర్ చేసినటువంటి అధ్యయనానికి సంబంధించి సరికాని అంశం?**
1. అక్టోబర్21,2021 – మార్చి30 2023 ఆకస్మిక మరణాలకు సంబంధించిన వివరాలను అధ్యయనం చేశారు
2. ఈ అధ్యాయనంలో ఒక డోస్ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో ఆకస్మిక మరణాల ముప్పు ఎక్కువగా ఉందని తెలిపింది.
3. ఇందులో భాగంగా 2,916 కంట్రోల్ కేసులు సమాచారాన్ని స్వీకరించింది
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2,3 సరికానివి 4. పైవన్నీసరైనవి

**30. మహాసముద్రాలు లో అత్యంత లోతైన ప్రాంతానికి ప్రప్రథమంగా చేరుకున్న అమెరికా నౌకదళ మాజీ అధికారి డాన్వాల్స్ ఏతేదిన మరణించారు?**
1. నవంబర్ 11 2023 2. నవంబర్ 12 2023
3. నవంబర్ 13 2023 4. నవంబర్ 14 2023

**జవాబులు :**

**1)2, 2)2, 3)3, 4)1, 5)1, 6)2, 7)1, 8)2, 9)4 10)2, 11)3, 12)1, 13)1, 14)3, 15)1, 16)1, 17)2, 18)1, 19)3, 20)4, 21)2, 22)1, 23)2, 24)2, 25)4, 26)4, 27)2, 28)1, 29)2 30)2**



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.




# ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే ...!

**ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో అసలు ఆర్టికల్ 370 ఏంటి..? అది ఎందుకు వివాదా స్పదమైంది..? ఎందుకు రద్దయింది..? దాని పరిణామాలు ఎలా ఉంటాయి తదితర అంశాలను తెలుసు కుందాం..**

ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 11 డిసెంబరు 2023 న రాజ్యాంగ బద్ధంగానే ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం జరిగిందని తీర్పు చెప్పింది. రాజ్యాంగంలోని అన్ని అంశాలూ కశ్మీర్‌కు వర్తిస్తాయని, మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో జమ్మూకశ్మీర్ సమానమే అని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు వెనుక ఎటువంటి దురుద్దేశం కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 370 అనేది తాత్కాలిక నిబంధన మాత్రమే అని, శాశ్వతం కాదని స్పష్టం చేసింది.

**భారత రాజ్యాంగమే ఫైనల్**

జమ్ము కశ్మీర్‌కు సార్వభౌమాధికారం లేదని, భారత రాజ్యాంగమే ఫైనల్ అంటూ వెల్లడించింది. ఆర్టికల్ 370 జమ్ముకశ్మీర్లో యుద్ధవాతావరణాన్ని సృష్టించిందని, కేంద్రం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని సవాల్ చేయడం సరికాదంటూ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అలాగే రాష్ట్రపతి అధికారాలను ప్రతిసారి న్యాయపరిశీలనకు తీసుకోవడం సాధ్యంకాదని స్పష్టం చేసింది.

**ఎన్నికలు నిర్వహించాలి...**

జమ్మూకశ్మీర్ నుంచి లద్దాఖ్‌ను పూర్తిగా విభజించి, దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడాన్ని ధర్మాసనం సమర్థించింది. ప్రస్తుతం కేంద్రపాలిత ప్రాంతంగా కొనసాగుతున్న జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను త్వరగా పునరుద్ధరించాలని, జమ్మూకశ్మీర్‌లో 2024 సెప్టెంబరు 30వ తేదీలోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలను జారీ చేసింది.

**జమ్ముకాశ్మీర్ చారిత్రక నేపథ్యం :**

భారత స్వాతంత్రానికి ముందు జమ్ము కాశ్మీర్ బ్రిటీష్ వారి పాలన క్రింద ఒక స్వదేశీ సంస్థానంగా మహరాజ హరిసింగ్ పాలనలో ఉండేది. 20అక్టోబరు 1947న ఆజాది కాశ్మీర్ శక్తులు పాకిస్తాన్ సహాయంతో జమ్ము కాశ్మీర్‌పై దాడి జరిపాయి. రాజు హరిసింగ్ భారత ప్రభుత్వంలో ఒక ప్రవేశ అంగీకార పత్రంను 26 అక్టోబర్ 1947న కుదుర్చుకొని భారత యునియన్‌లో జమ్ము కాశ్మీర్‌ను విలీనం చేయడం జరిగింది. రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచార వ్యవహారాలకు సంబంధించి భారతప్రభుత్వానికి ఆధిపత్యం ఉంటుంది. ఆరాష్ట్ర ప్రజల కోరిక మేరకు రాజ్యాంగ పరిషత్తు ద్వారా జమ్ము కాశ్మీర్ తన రాజ్యాంగాన్ని తయారుచేసుకొనుటకు భారత ప్రభుత్వం అంగీకరించింది.

ఆర్టికల్ 370ను గోపాలస్వామి అయ్యంగార్ రూపొందించారు. ఆర్టికల్ 370ప్రకారం జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో పార్లమెంట్ చేసిన శాసనాలు అమలు చేయా లంటే ముందస్తుగా ఆ రాష్ట్ర శాసనసభ అనుమతి అవసరం.

**ముఖ్యాంశాలు :**

- ✡ జమ్ము&కాశ్మీర్ రాజ్యాంగం జమ్ము&కాశ్మీర్‌ను భారత యూనియన్‌లో అంతర్భాగంగా పేర్కొంది.
- ✡ భారత రాజ్యాంగంలోని ప్రకరణ 368 ప్రకారము జమ్ము&కాశ్మీర్ రాష్ట్ర రాజ్యాంగాన్ని సవరించుటకు పార్లమెంటుకు అధికారం లేదు. ఆ రాష్ట్ర శాసనసభ 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగాన్ని సవరించవచ్చు. ఆ సవరణ గవర్నర్ ఆమోదం పొందేవరకు అమలులోకి రాదు.
- ✡ భారత రాజ్యాంగానికి చేసిన సవరణ జమ్ము & కాశ్మీర్ రాష్ట్రానికి కూడా వర్తింపచేయాలంటే ఆ సవరణతో పాటు రాష్ట్రపతి ఆర్డర్ కూడా జారీ చేయాలి.
- ✡ జమ్ము & కాశ్మీర్ రాష్ట్ర గవర్నర్‌ను కూడా భారత రాష్ట్రపతే నియమిస్తాడు. ఇలా నియమించేటపుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తప్పనిసరిగా సంప్రదించాలి.
- ✡ యుద్ధం మరియు విదేశీ దురాక్రమణ అనే కారణాల పై మాత్రమే ప్రకరణ 352ను అనుసరించి జమ్ము & కాశ్మీర్ రాష్ట్రప్రభుత్వం కోరితే లేదా ఆ రాష్ట్రం సమ్మతిస్తే తప్ప అంతర్గత కారణాల పై ఆర్టికల్ 352 ప్రకారం అత్యవసర పరిస్థితి విధించకూడదు.
- ✡ జమ్ము&కాశ్మీర్ రాష్ట్రంలో నేరుగా రాష్ట్రపతి పాలన విధించేందుకు అవకాశం లేదు. మొదట ఆ రాష్ట్ర రాజ్యాంగంలోని సెక్షన్ 92 ప్రకారం గవర్నరు పాలన విధించబడుతుంది. ఇది గరిష్టంగా 6 నెలల కాలం పాటు కొనసాగుతుంది. 6నెలల కాలం తర్వాత కూడా పరిస్థితులు చక్కబడలేదని భావించినట్లయితే రాష్ట్రపతిపాలన విధించబడుతుంది. అనగా జమ్ము&కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన విధించే రోజు ముందునుండి 6 నెలల కాలంపాటు ఆ రాష్ట్రంలో గవర్నర్ పాలన కొనసాగుతూ ఉండి ఉండాలి.
- ✡ జమ్ము&కాశ్మీర్ శాసనసభ ఒక శాసనాన్ని ఆమోదించడం ద్వారా దాని పదవీకాలాన్ని మరొక సంవత్సరం పాటు పొడిగించుకునే వీలుంది.
- ✡ అత్యవసర పరిస్థితి కొన సాగినంత కాలం శాసనసభ పదవీకాలాన్ని 1 సంవత్సరం చొప్పున ఎన్నిసార్లయినా పొడిగించవచ్చు. కాని అత్యవసర పరిస్థితి ముగిసి పోయిన తర్వాత 6 నెలలకు మించి శాసనసభ పదవీ కాలం కొనసాగరాదు.




- ✡ 1976 నాటి పట్టణ భూమి చట్టం కూడా ఇక్కడి వారికి వర్తించదు. దేశంలోని ఇతర ప్రాంతాల వారు ఎవరూ ఈ రాష్ట్రంలో భూమి కొనలేరు. పౌరసత్వం, ఆస్తియాజమాన్యం, ప్రాథమిక హక్కులు కశ్మీరీలకు ప్రత్యేకంగా ఉంటాయి.

**చారిత్రక తప్పిదాలు...**

గత పాలకులు అవలంభించిన విధానాల కారణంగానే కాశ్మీర్ సమస్య అనేక దశాబ్దాలపాటు రావణ కాష్టంలా రగులుతూ వచ్చింది. 1947 జూలైలో కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేస్తానని అప్పటి కాశ్మీర్ రాజు మహారాజా హరిసింగ్ చేసిన ప్రతిపాదనను ఆమోదించకుండా నెహ్రూ తటపటాయించారు. తదనంతరం పాకిస్తాన్ కాశ్మీర్‌పై దాడి చేసింది. భారత సైన్యం శ్రీనగర్‌ను స్వాధీనం చేసుకుని పాకిస్తాన్ సైన్యాన్ని కాశ్మీర్ లోని ఇతర భూభాగం నుంచి తిప్పికొడుతున్న తరుణంలో భారత సైన్యం ముందుకు పోకుండా నిలువరించారు. కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్య సమితికి తీసుకువెళ్ళడం ఆర్టికల్ 370 ప్రవేశపెట్టడానికి కారణం అయింది. 1965లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో భారత సైన్యం లాహోర్ వరకు చొచ్చుకు పోగలిగినా పీవోకేను మాత్రం తిరిగి పొందలేక పోయింది. సిమ్లా ఒప్పందంలో ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టడానికి పాకిస్తాన్ సిద్ధం అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం దానిని సద్వినియోగం చేసుకోలేక పోయింది.

**ఆర్టికల్ 370 రద్దు**

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అనంతరం జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత (జమ్మూ-కశ్మీర్, లడఖ్) ప్రాంతాలుగా ప్రకటించింది.

**370 రద్దు తదనంతర పరిణామాలు..**

- ○ జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక పతాకం, రాజ్యాంగం, గీతం రద్దయ్యాయి. అన్ని కేంద్ర చట్టాలు ఇక్కడ అమలవుతాయి. స్వయం ప్రతిపత్తి ఉండదు.
- ○ జమ్ము కశ్మీర్‌లో ఎవరైనా భూమి కొనుగోలు చేయొచ్చు. బదిలీ చేసుకోవచ్చు.
- ○ కశ్మీరీలకు ద్వంద్వ పౌరసత్వం వర్తించదు.
- ○ ఆర్పీసీ(రణబీర్ శిక్షా స్మృతి) స్థానంలో ఐపీసీ(భారత శిక్షా స్మృతి) అమలు
- ○ జిల్లా స్థాయి అభివృద్ధి మండళ్లను(డీడీసీ) ఏర్పాటు చేశారు. మండలి సభ్యులు నేరుగా ప్రజలతోనే ఎన్నిక కావాల్సి ఉంది.

ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూ, కాశ్మీర్‌లో గడచిన నాలుగేళ్ళలో గణనీయమైన మార్పులు సంభవించాయి. ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. శాంతి భద్రతలు మెరుగుపడ్డాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత గతంలోలా భారీ స్థాయిలో దాడులు జరగలేదు. క్రీడా వసతుల కల్పనతో యువత వాటిపై దృష్టి సారించింది. పంచాయతీఎన్నికలు విజయవంతంగా పూర్తికావడం అక్కడి ప్రజల ప్రజాస్వామిక స్వభావాన్ని సుస్పష్టం చేసింది జిల్లా అభివృద్ధి మండళ్ళ ద్వారా అధికార వికేంద్రీకరణ జరిగింది. ప్రధానమంత్రి అభివృద్ధి ప్యాకేజి కింద కొత్త ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టారు. టూరిజం, పెట్టుబడులు, వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనంపై పెట్టిన దృష్టి వలన ఆర్థిక రంగం శక్తి పుంజుకుంటోంది.

భారత దేశంలో ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైన నాయకుడు నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రిగా ఉండటం, మరోవైపు పాకిస్తాన్ ఆర్థికంగా చతికలబడటం, నాయకత్వలేమితో కాశ్మీర్ పై మునుపటి దూకుడు ప్రదర్శించలేక పోతోంది. పీఓకేలో సైతం ఇటీవల పాకిస్తాన్‌పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోంది. పరిస్థితులు అనుకూలంగా ఉన్న ప్రస్తుత తరుణంలో కాశ్మీర్ అభివృద్ధికి ప్రభుత్వ చర్యలకు అన్ని పార్టీలు అండగా నిలిస్తే కాశ్మీర్ అచిర కాలంలో అభివృద్ధి పథంలో పయనిస్తుంది.



**- డా॥ వి. సతీష్**

**సుప్రీంకోర్టు తీర్పుపై అభిప్రాయాలు**

**అభివృద్ధి ఫలాలను అందిస్తాం'**

ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం. ఇది కేవలం చట్టపరమైన తీర్పు మాత్రమే కాదు, ఒక ఆశా కిరణం. 'ఇది ఉజ్వల భవితకు, బలమైన ఐక్య భారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం' ఇది ప్రతి భారతీయుడూ గర్వించే తీర్పు. 'జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం' మా పోరాటం కొనసాగుతుంది.

**- నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రి**

**రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం**

సుప్రీం తీర్పు తర్వాత కూడా ఆర్టికల్ 370 శాశ్వతమైనదేనని ఎవరైనా చెప్తే.. వాళ్లు భారత రాజ్యాంగాన్ని, పార్లమెంట్‌ను అవమానించినట్లే, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 వేర్పాటువాదానికి దారితీసింది. అది తీవ్రవాదాన్ని ప్రోత్సాహించింది సరైన సమయంలో జమ్ముకశ్మీర్‌కి రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం, కశ్మీరీలకు న్యాయం చేసేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత భారీ స్థాయిలో దాడులు జరగలేదన్నారు. ఉరీ, పుల్వామా సెక్టార్లలో మారణహోమం సృష్టించిన వారిని.. వాళ్ల ఇంటికి వెళ్లి మరీ హతమార్చాం. ఇప్పుడు దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధాని ఉన్నారు

**- అమిత్ షా ,హోం శాఖ మంత్రి**

**కాశ్మీరీ వలసదారులకు న్యాయం జరిగింది.**

దశాబ్దాల అనంతరం కాశ్మీరీ వలసదారులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. కాశ్మీర్ చరిత్రలో అత్యంత దుర్మార్గుడైన పాలకుడి చేతిలో కనీవినీ ఎరుగని మారణకాండను ఎదుర్కొని, అరాచకాలు, అకృత్యాలు, నిర్బంధాలపాలై సర్వసం కోల్పోయి జన్మభూమి నుంచి వలస వచ్చిన కాశ్మీరీ శరణార్థుల జీవితాలకు భరోసా కల్పిస్తూ రాజ్యసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జమ్మూ, కాశ్మీర్ రిజర్వేషన్ బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునఃవ్యవస్థీరణ బిల్లుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం

**- విజయసాయి రెడ్డి, వైఎస్సార్సీపీ సభ్యులు**

**కోర్టు తీర్పు నిరాశపరిచింది..**

**సుప్రీం తీర్పు విచారకరం..**

సుప్రీంకోర్టు తీర్పు దురదృష్టకరం.. దీనిపై జమ్మూ కశ్మీర్ ప్రజలు సంతోషంగా లేరు. మా ఆశలు అడియాశలయ్యాయి. **- గులాంనబీ ఆజాద్**

**ఇది మరణ శాసనమే..**

పార్లమెంట్‌లో రాజ్యాంగ విరుద్ధంగా తీసుకున్న నిర్ణయం.. ఇప్పుడు చట్టబద్ధమైందిగా ప్రకటించారు. ఇది జమ్మూకశ్మీర్‌కే కాకుండా భారతదేశం అనే భావనకే మరణ శిక్ష వంటిది. **- మెహబూబా ముఫ్తీ**

సుప్రీం కోర్టు తీర్పు నిరాశపరిచింది.. అయినా మేం నిరుత్సాహపడట్లేదు. ఆర్టికల్ 370 రద్దు చేయడానికి బీజేపీకి దశాబ్దాలు పట్టింది. మేం సుదీర్ఘ పోరాటానికి సిద్ధమవుతున్నాం. **- ఒమర్ అబ్దుల్లా**

**ఐరాస తీర్మానాలకు విరుద్ధం**

ఆర్టికల్ 370 రద్దుపై భారత సుప్రీంకోర్టు తీర్పునకు ఎలాంటి చట్టబద్ధమైన విలువ లేదు. భారతప్రభుత్వ ఏకపక్ష చర్యను అంతర్జాతీయ చట్టాలు గుర్తించబోవు. ఐరాస తీర్మానాల ప్రకారం కశ్మీరీ ప్రజలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉన్నారు. ఆ హక్కును వారి నుంచి ఎవరూ విడదీయలేరు. **- పాకిస్థాన్**

**సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో సభ్యులు**

జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC

### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

## వాతావరణం-నిర్మాణం




**1. క్రింది వానిలో వాతావరణంలోని ఆవరణలు భూమి ఉపరితలం నుండి వరుసక్రమంలో అమర్చండి.**
1. స్ట్రాటో ఆవరణం, మీసో ఆవరణం, ఐనో ఆవరణం, ట్రోపో ఆవరణం
2. ట్రోపో ఆవరణం, ఎక్సో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం
3. ఐనో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, మీసో ఆవరణం, ఎక్సో ఆవరణం
4. ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, మీసో ఆవరణం, ఎక్సో ఆవరణం

**2. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - ట్రోపో ఆవరణం యొక్క ఎత్తు భూమధ్యరేఖ ప్రాంతంలో 18 కి.మీ. ఉంటుంది.**
**కారణం (ఆర్) - భూమధ్యరేఖ ప్రాంతంలో ఉష్ణ సంవహన ప్రక్రియ ఎక్కువగా జరుగుతుంది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**3. ఏ వాయువు వృక్ష ప్రపంచానికి ముఖ్యంగా లెగ్యుమినస్ మొక్కలకు వరప్రసాదంగా ఉపయోగపడుతుంది.**
1. నైట్రోజన్ 2. హీలియం
3. కార్బన్ డై ఆక్సైడ్ 4. హైడ్రోజన్

**4. క్రింది వాటిని జతపరుచుము**
1. నైట్రోజన్ ఎ. $CO_2$
2. కార్బన్ డై ఆక్సైడ్ బి. AgI
3. సోడియం కార్బోనేట్ సి. $N_2$
4. సిల్వర్ అయోడైడ్ డి. $Na_2CO_3$

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**5. క్రింది వానిలో సరైన అంశాలను వ్రాయండి.**
ఎ. ఆక్సిజన్ ప్రాణవాయువు అంటారు.
బి. ఆక్సిజన్ జీవుల శ్వాసక్రియలో కీలకపాత్ర వహిస్తుంది.
సి. ఓజోన్ వాయువు ఏర్పరచడంలో కీలకపాత్ర వహిస్తుంది.
డి. అతినీలలోహిత కిరణాలను హరింపచేస్తుంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**6. వాతావరణంలో వాయువులు అవరోహణ క్రమంలో అమర్చండి.**
1. నైట్రోజన్, ఆక్సిజన్, ఆర్గాన్, కార్బన్ డై ఆక్సైడ్
2. నైట్రోజన్, ఆర్గాన్, ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్
3. నైట్రోజన్, ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, ఆర్గాన్
4. నైట్రోజన్, కార్బన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్, ఆర్గాన్

**7. క్రింది వాటిని పరిశీలింపుము.**
**ప్రతిపాదన (ఎ) - వాతావరణంలోని ట్రోపో ఆవరణ వాతావరణ అలజడులకు నిలయం.**
**కారణం (ఆర్) - దుమ్ము, ధూళి కణాలు, నీటి ఆవిరి లాంటి అంశాలు ఈ ట్రోపో ఆవరణలో ఉండడంతో పాటు పైకి వెళ్ళే కొలది ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**8. స్ట్రాటో ఆవరణము పైన భాగములో ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరగటానికి గల కారణము గుర్తించండి.**
1. ఉష్ణోగ్రత క్షీణత క్రమము వలన
2. వేడి గాలిని ఊర్ధ్వముఖంగా బదిలీ చేసే వహన ప్రక్రియ
3. ఓజోన్ వాయువు అతి నీలలోహిత కిరణాలను గ్రహించడం.
4. వాతావరణము ఓజోన్ పొరను వాయువు గ్రహింపచేయలేకపోవడం.

**9. క్రింది వానిలో సరికాని జత ఏది?**
1. స్ట్రాటో ఆవరణం - 50 కి.మీ.
2. మీసో ఆవరణం - 80 కి.మీ.
3. థర్మో ఆవరణం - 400 కి.మీ.
4. ఐనో ఆవరణం - 400 కి.మీ.

**10. క్రింది వానిలో కార్బన్ డై ఆక్సైడ్‌కి సరికాని అంశాన్ని గుర్తించండి.**
ఎ. గ్లోబల్ వార్మింగ్‌కు కారణమైన ప్రధాన వాయువు.
బి. మొక్కల కిరణజన్య సంయోగక్రియలో ప్రధానపాత్ర వహిస్తుంది.
సి. భూమి ఉష్ణోగ్రతలకు సంబంధం లేనటువంటి వాయువు.
డి. దీనిని ప్రయోగశాలలో బొగ్గుపులుసు వాయువు అంటారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి , డి

**11. క్రింది వాటిని జతపరుచుము**
వాయు సంఘటనము శాతము
1. నియాన్ ఎ. 0.00182
2. హీలియం బి. 0.000524
3. క్రిప్టాన్ సి. 0.000114
4. హైడ్రోజన్ డి. 0.00005

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

**12. స్ట్రాటో ఆవరణమునకు సంబంధించి క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. ఈ ఆవరణంను సమతాప ఆవరణం అంటారు.
బి. ఈ ప్రాంతం మేఘరహితంగా, పారదర్శకంగా, పలుచబడి ఉంటుంది.
సి. సిర్రస్ మేఘాలు విస్తరించి ఉంటాయి.
డి. విమానాలు ప్రయాణించడానికి అనుకూలంగా ఉంటుంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**13. ఈ క్రింది అంశాలను పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - భూ వాతావరణంలోని 25-35 కి.మీ. ఎత్తులో ఓజోన్ పొర ఉంటుంది. కారణం (ఆర్)-అందువలన ఇక్కడ ఎటువంటి వాతావరణ అలజడులు ఏర్పడక వాతావరణం ప్రశాంతంగా పారదర్శకంగా ఉంటుంది.**
1. ఏ నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
3. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
4. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు.

**14. క్రింది వాటిని జతపరుచుము**
వాతావరణ పొర మారుపేర్లు
1. ట్రోపో ఆవరణం ఎ. సజాతీయ ఆవరణం
2. స్ట్రాటో ఆవరణం బి. ఉష్ణ ఆవరణం
3. మీసో ఆవరణం సి. బాహ్యట్రోపో ఆవరణం
4. థర్మో ఆవరణం డి. సమతాప ఆవరణం
5. ఎక్సో ఆవరణం ఇ. పరివర్తన ఆవరణం

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-ఇ, 2-ఎ, 3-సి, 4-బి, 5-డి
3. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
4. 1-ఇ, 2-డి, 3-సి, 4-ఎ, 5-బి

**15. ఈ క్రింది ఏ ఆవరణాలలో ఉష్ణోగ్రత క్షీణతాక్రమము ఏర్పడుతాయి.**
1. ట్రోపో ఆవరణం, మీసో ఆవరణం
2. ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం
3. ట్రోపో ఆవరణం, థర్మో ఆవరణం
4. ట్రోపో ఆవరణం, ఎక్సో ఆవరణం

**16. క్రింది వానిలో సరైన అంశాలను పరిశీలింపుము**
ఎ. థర్మో ఆవరణంలో థర్మో న్యూక్లియర్ చర్యల వలన విద్యుదయస్కాంత తరంగాలు జనిస్తాయి.
బి. ఐనో ఆవరణం (6) పొరలుగా విభజించబడింది.
సి. జి-పొరలో అతినీలలోహిత ఫోటాన్లు నైట్రోజన్ అణువులతో చర్యలు జరుపుతాయి.
డి. స్పోరాడిక్ ఇ-పొర రేడియో తరంగాలను పరావర్తనం చెందిస్తుంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**17. క్రింది వానిని జతపరుచుము**
పొర సరిహద్దు ఏయే పొరల మధ్య
1. ట్రోపో పాస్ ఎ. థర్మోస్ఫియర్ - ఎక్సో స్ఫియర్
2. స్ట్రాటో పాస్ బి. మీసో స్ఫియర్ - థర్మో స్ఫియర్
3. మీసో పాస్ సి. స్ట్రాటో స్ఫియర్ - మీసో స్ఫియర్
4. థర్మోపాస్ డి. ట్రోపో స్ఫియర్ - స్ట్రాటోస్ఫియర్

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**18. వాతావరణ అధ్యయనాన్ని ఏమని పిలుస్తారు?**
1. క్లైమెటాలజీ 2. వెదరాలజీ
3. మెటియోరాలజీ 4. సిస్మాలజీ

**19. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - భూ వాతావరణంలోని 13 కి.మీ.ల పైన ఉన్న ఎత్తులో నీటి ఆవిరి ఉండదు.**
**కారణం (ఆర్) - భూ వాతావరణంలోని 13 కి.మీ.ల పైన ఉన్న ఎత్తులో ఎటువంటి వాతావరణ అలజడులు ఉండవు.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజం.

**20. పొర వాయువుల ఉనికి ఆధారంగా జతపరుచుము**
1. నత్రజని పొర ఎ. 90-200 కి.మీ.ల ఎత్తు
2. ఆక్సిజన్ పొర బి. 200-1125 కి.మీ.ల ఎత్తు
3. హీలియం పొర సి. 1125-3540 కి.మీ.ల ఎత్తు
4. హైడ్రోజన్ పొర డి. 3540-9660కి.మీ.ల ఎత్తు.

1. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
2. 1-బి, 2-బి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**21. క్రింది వానిలో సరియైన అంశాలను పరిశీలింపుము**
ఎ. మీసో ఆవరణం యొక్క పై సరిహద్దు భాగాన్ని అతిశీతలమైన భాగంగా పిలుస్తారు.
బి. మీసో ఆవరణంలో ఉష్ణోగ్రత క్షీణత క్రమ పరిస్థితులున్నందున దీనిని బాహ్యట్రోపో ఆవరణం అని పిలుస్తారు.
సి. ఉల్కలు ఈ ఆవరణంలో మండించబడుతాయి.
డి. భూగోళాన్ని పరిరక్షించడంలో ఓజోన్ పొర ఈ పొరకు కీలకపాత్ర వహిస్తుంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి , డి

**22. వాతావరణంలోని వాయు సంఘటన స్థితిని ఆధారంగా చేసుకొని స్థిరమైన వాయువులు కానిది ఏది?**
1. నైట్రోజన్, ఆక్సిజన్, హీలియం
2. కార్బన్ డై ఆక్సైడ్, మిథేన్, క్రిప్టాన్
3. ఆక్సిజన్, నైట్రోజన్, ఓజోన్
4. ఆర్గాన్, హైడ్రోజన్, హీలియం

**23. శీతోష్ణస్థితి అధ్యయనం చేయు శాస్త్రం?**
1. క్లైమెటాలజీ 2. వెదరాలజీ
3. మెటియోరాలజీ 4. ఓరాలజీ

**24. ట్రోపో ఆవరణం ధ్రువాల వద్ద, భూమధ్యరేఖవద్ద వరుసగా ఎంత ఎత్తువరకు వ్యాపించి ఉంటుంది?**
1. 8 కి.మీ. మరియు 28 కి.మీ.
2. 18 కి.మీ. మరియు 8 కి.మీ.
3. 14 కి.మీ. మరియు 18 కి.మీ.
4. 8 కి.మీ. మరియు 18 కి.మీ.

**25. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - స్ట్రాటో ఆవరణంలో వర్ణాన్నివ్వని ప్రత్యేక మేఘం ఉంటుంది.**
**కారణం (ఆర్) - ఆ మేఘంనే ముత్యాల తల్లుల మేఘం అని పిలుస్తారు.**
1. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది
2. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు
3. (ఎ) మరియు (ఆర్) నిజమైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) నిజమైనవి. కాని (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.

**26. వాతావరణం భూమిని ఆవరించి స్థిరంగా ఉండడానికి కారణం**
1. వాతావరణ పీడనం 2. భూమి గురుత్వాకర్షణ శక్తి
3. వీచే పవనాలు 4. నైట్ ప్రవాహాలు

**27. క్రింది వాటిని జతపరుచుము**
శాతము వాయు సంఘటనం
1. 78.084% ఎ. ఆక్సిజన్
2. 20.946% బి. కార్బన్ డై ఆక్సైడ్
3. 0.934% సి. నైట్రోజన్
4. 0.036% డి. ఆర్గాన్

**28. సమరూప ఆవరణంలో లేనటువంటిదాన్ని గుర్తించుము**
1. ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం
2. స్ట్రాటో ఆవరణం, థర్మో ఆవరణం, ఎక్సో ఆవరణం
3. మీసో ఆవరణం, థర్మో ఆవరణం, ఎక్సో ఆవరణం
4. థర్మో ఆవరణం, ఎక్సో ఆవరణం

**29. ఈ-పొరను క్రింది విధంగా పిలుస్తారు.**
1. ఎప్లీటన్ పొర 2. వాన్ అలెన్ పొర
3. కెన్నల్లీ హెవీసైడ్ పొర 4. అంగ్ స్ట్రామ్ పొర

**30. ఎలక్ట్రిక్ బల్బులో ఉపయోగించేది ఏది?**
1. నియాన్ 2. ఆర్గాన్ 3. క్రిప్టాన్ 4. హైడ్రోజన్

**జవాబులు :** 1)4, 2)2, 3)1, 4)3, 5)4, 6)1, 7)2, 8)3, 9)4, 10)3, 11)1, 12)4, 13)2, 14)3, 15)1, 16)4, 17)2, 18)3, 19)1, 20)4, 21)3, 22)2, 231, 24)4, 25)3, 26)2, 27)1, 28)4, 29)3, 30)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

భారత ఆర్థిక వ్యవస్థలో ఈ ప్రణాళిక ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది. మొదటిసారిగా మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చింది. నూతన ఆర్థిక విధానాల అమలుతో ఆర్థిక పరిస్థితి చక్కబడింది. పెట్టుబడుల ఉపసంహరణ ఈ ప్రణాళికతో ప్రారంభం కావడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి మార్కెట్ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వడం, ఈ ప్రణాళిక నుండి సూచనాత్మక ప్రణాళిక అమలు పరచబడడం మొదలైన ప్రత్యేకతలు సంతరించుకున్నప్పటికీ ధనిక, పేదవర్గాల మధ్య అంతరాలు పెరిగాయి.

**1. 1990-92 సంవత్సరాల మధ్య వార్షిక ప్రణాళికలు అమలు చేయడానికి ప్రధాన కారణం**

ఎ. ఆర్థిక సంక్షోభం బి. రాజకీయ అస్థిరత
సి. విదేశీ చెల్లింపుల సంక్షోభం డి. పైవన్నీ

**జవాబు : డి**

**2. 8వ మరియు 9వ పంచవర్ష ప్రణాళిక రెండింటిలో పరిష్కరించబడిన ముఖ్యమైన సమస్యను గుర్తించుము**

ఎ. అధిక మొత్తంలో ఉపాధి అవకాశాలను కల్పించడం
బి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం
సి. వస్తు సేవలకు స్థిరమైన ధరలు కల్పించడం
డి. జనాభా పెరుగుదలను నియంత్రించడం

**జవాబు : డి**

**3. ఎనిమిదవ ప్రణాళిక ప్రధాన లక్ష్యం**

ఎ. సామాజిక న్యాయం, సత్వర వృద్ధి
బి. పేదరిక నిర్మూలన మరియు నిరుద్యోగం తొలగింపు
సి. శీఘ్ర పారిశ్రామికీకరణ డి. వ్యవసాయ వృద్ధి

**జవాబు : బి**

**4. 8వ ప్రణాళిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఏ విధమైన ప్రభావం చూపినది?**

ఎ. మిగులు ఉత్పత్తుల ఎగుమతి బి. ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి
సి. గ్రామీణ ప్రజల తలసరి ఆదాయాలు పెరగడం
డి. వ్యవసాయ ఆధునికీకరణ అమలు

**జవాబు : ఎ**

**5. 8వ ప్రణాళికలో పరిష్కరించబడని సమస్యను కిందివానిలో గుర్తించుము.**

ఎ. ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి లేకపోవడం బి. నిరక్షరాస్యత
సి. నిరుద్యోగ సమస్యను నివారించలేకపోవడం
డి. విదేశీ వ్యాపారాలు లేకపోవడం

**జవాబు : డి**

**6. ఈ క్రింది వాటిలో 8వ ప్రణాళిక లక్ష్యం కాని అంశాన్ని గుర్తించండి.**

ఎ. పరిశ్రమల ఆధునికీకరణ
బి. మానవ వనరుల అభివృద్ధి
సి. విద్య, ఆరోగ్య సంరక్షణ
డి. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి

**జవాబు : డి**

**7. మహిళా సమృద్ధి యోజన, మధ్యాహ్న భోజన పథకం, గంగా కళ్యాణ్ యోజన పథకం ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టబడినాయి?**

ఎ. 6వ ప్రణాళిక బి. 7వ ప్రణాళిక
సి. 8వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక

**జవాబు : సి.**

**8. మధ్యాహ్న భోజన పథకం, ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన వంటి కార్యక్రమాలను ఏ ప్రణాళికలో ప్రారంభించారు?**

ఎ. 10వ ప్రణాళిక బి. 12వ ప్రణాళిక
సి. 5వ ప్రణాళిక డి. 8వ ప్రణాళిక

**జవాబు : డి**

**9. 8వ ప్రణాళిక యొక్క లక్ష్య వృద్ధి రేటు, నమోదైన వృద్ధి రేటును గుర్తించుము**

ఎ. 7.7%, 6.6% బి. 5.6%, 6.8%
సి. 5.4%, 6.3% డి. 7%, 9.1%

**జవాబు : బి**

**10. 8వ ప్రణాళిక వ్యయం కింది వానిలో**

ఎ. 7,98,100 కోట్లు బి. 7,97,110 కోట్లు
సి. 7,96,100 కోట్లు డి. 7,95,100 కోట్లు

**జవాబు : ఎ**

**11. ప్రభుత్వ వ్యయం కంటే ప్రయివేటు వ్యయం అధికంగా ఉన్న ప్రణాళిక ఈ కింది వానిలో**

ఎ. 6వ ప్రణాళిక బి. 8వ ప్రణాళిక
సి. 10వ ప్రణాళిక డి. 12వ ప్రణాళిక

**జవాబు : బి**

**12. 8వ ప్రణాళికా కాలంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు కింది వానిలో**

ఎ. ప్రణబ్ ముఖర్జీ బి. మధు దండావతే
సి. కె.సి. పంత్
డి. మాంటెక్ సింగ్ అహ్లూ వాలియా

**జవాబు : ఎ**

**తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997-2002) :**

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మధు దండావతే నేతృత్వంలో 1997 ఏప్రిల్ 1 నుండి ఈ ప్రణాళిక అమల్లోకి వచ్చింది.
- ప్రణాళికా కాలం : 1997-2002
- ప్రణాళికా సంఘం అధ్యక్షుల :దేవెగౌడ, వాజ్‌పేయి
- ఉపాధ్యక్షులు : మధు దండావతే
- ప్రణాళికా వ్యూహం : ఎల్‌పిజి నమూనా
- ప్రధానలక్ష్యం : సమానత్వం, సామాజిక న్యాయంతో కూడిన ఆర్థిక వృద్ధి
- వృద్ధిరేటు లక్ష్యం : 6.5%
- నమోదైన వృద్ధి రేటు: 5.4%
- వ్యవసాయ వృద్ధి లక్ష్యం: 4.2%
- సాధించిన వృద్ధి : 2.1%
- పారిశ్రామిక వృద్ధి లక్ష్యం : 3.0%
- సాధించిన వృద్ధి : 4.5%
- సేవల రంగం వృద్ధి రేటు : 7.8%
- తలసరి ఆదాయ వృద్ధి రేటు : 3.4%
- సగటు వార్షిక వృద్ధి రేటు : 6.7%
- సాంఘిక న్యాయం, సమానత్వంతో కూడిన వృద్ధి, గ్రామీణాభివృద్ధిపై ఈ ప్రణాళిక ఎక్కువగా దృష్టి సారించింది. వీటిని సాధించటానికి నాలుగు అంశాలపై దృష్టి పెట్టడం జరిగింది. అవి 1. జీవన నాణ్యత 2. ఉపాధి అవకాశాలు పెంపు (3) ప్రాంతీయ వ్యత్యాసాల తొలగింపు (4) స్వయం ఆధారితం.
- వేగవంతమైన ఆర్థిక వృద్ధికి, సామాజిక న్యాయం మరియు సమానత్వానికి ప్రాధాన్యతనిస్తూ వృద్ధిని పెంచడం, సమాజంలో ప్రబలంగా ఉన్న చారిత్రక అసమానతలను సరిదిద్దడం మొదలైనవి ఈ ప్రణాళికలో లక్ష్యాలుగా పెట్టుకున్నాం.

**లక్ష్యాలు :**

1. జనాభా నియంత్రణ
2. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఉపాధి కల్పన
3. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల లభ్యత
4. పిల్లలందరికీ ప్రాథమిక విద్య
5. ధరల స్థిరీకరణ
6. వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడం
7. ఉపాధిని పెంచడానికి ప్రభుత్వ మరియు ప్రయివేటు భాగస్వామ్యం.

- ఈ ప్రణాళిక మొత్తం వ్యయం రూ. 8,59,200 కోట్లు కాగా వాస్తవంగా వ్యయం చేసిన మొత్తం 9,41,041 కోట్లు. ఇందులో అత్యధికంగా రవాణా, సమాచార రంగానికి 25% నిధులు కేటాయించారు. శక్తిపై 23.3%, వ్యవసాయం-నీటి పారుదలపై 21.4%, సాంఘిక సేవలపై 20.1%, పరిశ్రమలపై 8% నిధులను కేటాయించారు.

**9వ ప్రణాళిక-కార్యక్రమాలు :**

1. 1997లో ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్, బాలిక సమృద్ధి యోజన, స్వర్ణ జయంతి సహరి రోజ్‌గార్ యోజన (యస్‌జెయస్ ఆర్‌వై) మొదలైన పథకాలను ప్రారంభించారు. యస్‌జెయస్‌ఆర్‌వై పథకాన్ని జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌గా మార్పుడం జరిగింది.
2. 1998లో ఏ.పి. రూరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, రైతులకు రుణ సహాయం కోసం కిసాన్ క్రెడిట్ కార్డ్ ్ర పంపిణీ, నేషనల్ హైవే డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఏర్పాటయ్యాయి.
3. 1999లో జవహర్ గ్రామీణ సమృద్ధి యోజన, స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన, వృద్ధులకు ఆహారధాన్యాల పంపిణీకై అన్నపూర్ణ యోజన పథకం, జాతీయ వ్యవసాయ భీమా పథకం ఏర్పాటు చేసారు.
4. 2000 సంవత్సరంలో జనశ్రీ భీమా యోజన, అంత్యోదయ అన్న యోజన పథకం, 2వ జాతీయ జనాభా విధానం, సెజ్ ల ఏర్పాటు, రెండవ జాతీయ వ్యవసాయ విధానం, రంగరాజన్ అధ్యక్షతన నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌ను వందశాతం కేంద్రప్రభుత్వ వ్యయంతో గ్రామ రహదారుల నిర్మాణం కోసం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం మొదలైనవి ఏర్పాటు చేసారు.
5. మధ్యాహ్న భోజన పథకం, ఉచిత ప్రాథమిక విద్య అమలు కోసం సర్వశిక్షా అభియాన్, అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్ జోన్, పట్టణ ప్రాంత పేదలకు మరుగుదొడ్లు, గృహనిర్మాణం పనుల కోసం వాల్మీకి అంబేద్కర్ యోజన పథకం మొదలైనవి 2001లో ప్రారంభించారు.

**9వ ప్రణాళిక - సమీక్ష :**

- ఈ ప్రణాళిక, లక్ష్యాలను సాధించడంలో విఫలమైనప్పటికీ, పేదరికాన్ని 26శాతానికి తగ్గించడంలో సఫలీకృతమైందని చెప్పవచ్చు. ఒరిస్సాలో తుఫాను, గుజరాత్‌లో భూకంపం, కార్గిల్ యుద్ధం మొదలైన కారణాల వల్ల నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించ లేకపోయాం.
- 1997లో ఆసియా సంక్షోభం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఫలితంగా వ్యవసాయ రంగం వృద్ధిరేటు తగ్గింది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**ప్రాక్టీస్ బిట్స్ :**

**13. 9వ ప్రణాళిక యొక్క లక్ష్య వృద్ధి రేటు, సాధించిన వృద్ధిరేటును గుర్తించుము**

ఎ. 6.5% & 5.4% బి. 6.5% & 5.5%
సి. 6.5% & 5.6% డి. 6.5% & 5.1%

**జవాబు : ఎ**

**14. సాంఘికన్యాయం, సమానత్వంతో కూడిన ఆర్థికవృద్ధి ఏ ప్రణాళిక లక్ష్యం?**

ఎ. 10వ ప్రణాళిక బి. 11వ ప్రణాళిక
సి. 12వ ప్రణాళిక డి. 9వ ప్రణాళిక

**జవాబు : డి**

**15. 9వ పంచవర్ష ప్రణాళిక అమలు సమయంలో భారత ప్రధాని ఎవరు?**

ఎ. అటల్ బిహారీ వాజ్‌పేయి బి. చరణ్ సింగ్
సి. మన్మోహన్ సింగ్ డి. చంద్రశేఖర్

**జవాబు : ఎ**

**16. రైతులకు ఋణ సౌకర్యం కల్పించడం కోసం ఏర్పాటైన కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) సిస్టమ్ ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**

ఎ. 1995 సం. బి. 1999 సం.
సి. 1998 సం. డి. 1999-2000 సం.

**జవాబు : సి**

**17. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకోసం ఏర్పాటైన సర్వశిక్షా అభియాన్ ఏ ప్రణాళికలో అమలు చేసారు?**

ఎ. 8వ ప్రణాళిక బి. 9వ ప్రణాళిక
సి. వార్షిక ప్రణాళిక కాలంలో డి. 12వ ప్రణాళిక

**జవాబు : బి**

**18. సిక్ ఇండస్ట్రియల్ కంపెనీస్ చట్టంను 2002లో ఏ కమిటీ సూచనల మేరకు రద్దు చేసారు?**

ఎ. ఎస్.వి.ఎస్. రాఘవన్ కమిటీ
బి. అశోక్ మెహతా కమిటీ
సి. బాలకృష్ణ ఎరాడే కమిటి
డి. రంగరాజన్ కమిటీ

**జవాబు : సి.**

**19. జాతీయ వ్యవసాయ భీమా పథకం ఏ సంవత్సరంలో అమలు చేయబడినది?**

ఎ. 1995 బి. 1997 సి. 1998 డి. 1999

**జవాబు : డి**

**20. 2000 సంవత్సరంలో నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌కు అధ్యక్షత వహించిన వారు?**

ఎ. జి.వి. రామకృష్ణన్
బి. సి. రంగరాజన్ సి. ఆర్‌హెచ్. పాటిల్
డి. వకీలు మరియు బ్రహ్మానందం

**జవాబు : బి**

**21. 9వ ప్రణాళిక లక్ష్య వృద్ధి సాధన విఫలమవడానికి కారణం**

ఎ. కార్గిల్ యుద్ధం
బి. గుజరాత్ భూకంపం
సి. ఆసియా సంక్షోభం డి. పైవన్నీ

**జవాబు : డి**

**పదవ పంచవర్ష ప్రణాళిక (2002-07) :**

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు కె.సి. పంత్ నేతృత్వంలో 2002 ఏప్రిల్ 1 నుండి ఈ ప్రణాళిక అమల్లోకి వచ్చింది.
- ప్రణాళికా కాలం : 2002-07
- ప్రణాళికా సంఘం అధ్యక్షులు: వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్
- ఉపాధ్యక్షులు : కె.సి. పంత్
- ప్రణాళికా వ్యూహం : ఎల్‌పిజి నమూనా
- ప్రణాళికా ప్రధాన లక్ష్యం: సమానత్వం, సామాజిక న్యాయం,నాణ్యమైన మానవ వనరుల అభివృద్ధి
- వృద్ధిరేటు లక్ష్యం : 8.1%
- సాధించిన వృద్ధి రేటు : 7.7%
- తలసరి ఆదాయ వృద్ధి రేటు : 6.1%
- ప్రణాళికా అంచనా వ్యయం : రూ. 15,25,639 కోట్లు
- వాస్తవంగా అయిన వ్యయం : రూ. 16,18,460 కోట్లు.
- ప్రాంతీయ అసమానతల తొలగింపు, సార్వత్రిక విద్యావ్యాప్తి, 5ఏండ్లలో 50మిలియన్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం, విద్యావ్యాప్తి, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, అక్షరాస్యతను 2007 నాటికి 75%కి పెంచడం, 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం మొదలైనవి ఈ ప్రణాళికలో ఇతర ప్రధానాంశాలు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య www.suryaa.com



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

### డిసెంబర్ 4- 10

- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా నిలిచారు. యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో భారతదేశంలో 76 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరు కుంటున్నారు. మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రేడర్ ఉన్నారు. ఆయన నాయకత్వాన్ని మెక్సికో ప్రజలు 66 శాతం మంది ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. ఆండ్రెస్ తర్వాత స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ అలైన్ బెర్సెట్ మూడో స్థానంలో నిలిచారు. ఈ సర్వేలో బ్రెజిల్‌కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు.
- పీవోకేలోని కశ్మీరీ పండిట్ల విశ్వాసానికి ప్రతీక అయిన సరస్వతీ దేవి పురాతన దేవాలయం శారదా పీఠాన్ని పాక్ సైన్యం స్వాధీనం చేసుకున్నది.
- చదువును మధ్యలోనే వదిలేసిన దాదాపు 14 లక్షల మంది భారత బాలికలు తిరిగి పాఠశాలలకు వెళ్లేలా చేసిన 'ఎడ్యుకేట్ గర్ల్స్' వ్యవస్థాపకురాలు సఫీనా హుస్సేన్‌కు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఇన్నోవేషన్ సమ్మిట్ ఫర్ ఎడ్యుకేషన్ (డబ్ల్యూఐఎస్ఈ-వైజ్) అవార్డు దక్కింది.
- కాప్28 సదస్సులో భారత్ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ప్రపంచ ఉష్ణోగ్రతల పెరుగుదల నైతిక, రాజకీయ సమస్య అని, కేవలం వాతావరణ పరమైన, భౌతిక స్వభావం గల సమస్య కాదని, భారత్ 2005-2019 మధ్య కాలంలో ఉద్గారాల తీవ్రతను 33 శాతం తగ్గించిందని చెప్పారు.
- ఏడాదికి ఆరుసార్లు పంటనిచ్చే ప్రత్యేక గోధుమ వంగడాన్ని అభివృద్ధి చేసినట్టు మ్యూనిచ్ వర్సిటీ పరిశోధకులు వెల్లడించారు. ఈ సరికొత్త వంగడంతో కేవలం 10 వారాల్లోనే పంట చేతికొస్తుంది. నీటి వాడకం కూడా 95 శాతం వరకు తగ్గుతుందని వివరించారు. ఈ మేరకు జర్మనీకి చెందిన సైన్స్ వెబ్‌సైట్ 'డ్యుయిష్ వెల్లే' ఓ పరిశోధన పత్రాన్ని ప్రచురించింది.
- అమెరికాకు చెందిన ప్రముఖ నటి, గాయని, రచయిత్రి టేలర్ స్విఫ్ట్ 2023 ఏడాదికి టైమ్ మ్యాగ్‌జైన్ 'పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికయ్యారు.
- ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ బీబీసీకి కొత్త చైర్మన్‌గా బ్రిటన్ ప్రభుత్వం భారత మూలాలున్న సమీర్ షాను ఎంపిక చేసింది
- అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వానికి దౌత్యపరమైన గుర్తింపు ఇచ్చిన తొలి దేశంగా చైనా నిలిచింది.
- సైఫొద్దీన్ దావుదీ బోరా కమ్యూనిటీకి అధిపతి, భారత పౌరుడైన డాక్టర్ సైద్నా ముఫదల్ సైఫొద్దీన్‌కు పాకిస్థాన్ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'నిషాన్ ఏ పాకిస్థాన్'ను ఇచ్చింది.
- రొమాంటిక్ అప్పీల్‌ను సూచించే 'రిజ్..' అనే పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా 'ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్' (ఓయూపీ) ఎంపికచేసింది.
- ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ఉత్తర కొరియా తల్లులకు దేశాధినేత కిమ్ పిలుపునిచ్చారు.
- మాల్దీవుల నుంచి భారత సైన్యాన్ని ఉపసంహరించేందుకు భారత ప్రభుత్వం అంగీకరించిందని మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు తెలిపారు
- రెండు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ మద్రాస్ విదేశీ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి.
- కెప్టెన్ గీతిక కౌల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమి సియాచిన్‌లో విధులు నిర్వర్తించనున్న తొలి మహిళా ఆర్మీ అధికారిగా గుర్తింపు పొందారు
- తమిళనాడుకు చెందిన ప్రముఖ కవి, తత్వవేత్త, నీతిజ్ఞుడు తిరువళ్ళువార్ ను యూరోపియన్ దేశమైన ఫ్రాన్స్ గౌరవిస్తూ సెర్గి నగరంలో తిరువళ్ళువార్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు.
- శ్రీలంకలో విద్యుత్ సరఫరాలో సాంకేతిక సమస్య ఏర్పడడటంతో మొత్తం దేశ వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.
- కార్గిల్‌లో పాక్ సైనికుల చొరబాట్లు వద్దని వారించినందుకే తనను ప్రధాని పదవి నుంచి తప్పించి, ప్రభుత్వాన్ని పడగొట్టారని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు.

## జాతీయం

### డిసెంబర్ 4- 10

- అయోధ్య రామాలయంలో జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరుగనున్నది. ఈ నెల 23 నుంచి భక్తులు అయోధ్యకు వచ్చి రామ్‌లాలా దర్శనం చేసుకోచ్చు.
- ఎకనామిక్ టైమ్స్ వివరాల ప్రకారం విప్రో సీఈవో థియేర్రీ డెలపోర్టే రూ.82 కోట్ల వార్షిక వేతనంతో దేశంలో అత్యధిక వేతనం తీసుకుంటున్న సీఈవోగా నిలిచారు. రెండో స్థానంలో ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ పరేఖ్‌రూ.56.45 కోట్ల వార్షిక వేతనంతో ఉన్నారు. టెక్ మహీంద్రా సీఈవో సీపీ గుర్నానీ రూ.30 కోట్లు, టీసీఎస్ సీఈవో రాజేష్ గోపినాథన్ రూ.29 కోట్ల వార్షిక వేతనాలతో ఆ తర్వాత స్థానాల్లో నిలిచారు.
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా విష్ణు డియో సాయ్ ఎంపికయ్యారు. విష్ణు డియో సాయ్ గతంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రధాని నరేంద్రమోదీ తొలి క్యాబినెట్‌లో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు.
- బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు, మాయావతి తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్ తన రాజకీయ వారసుడని వెల్లడించారు.
- ఈ ఏడాది నిర్వహించిన నాలుగో జాతీయ లోక్ అదాలత్‌లో 1.17 కోట్ల కేసులను పరిష్కరించారు.
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫిక్కీ 96వ ఏజీఎంలో పాల్గొన్నారు. ప్రపంచంలోని ఐదు అగ్ర శ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా ఉందన్నారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.
- వికలాంగులు, 80 ఏళ్లు పైబడిన ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం వెసులు బాటు కల్పించటంతో 11 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 2.6 లక్షల మంది సీనియర్ సిటిజెన్లు(80 ఏళ్లు పైబడిన వారు), 70 వేల మంది వికలాంగులు మొత్తం 3.30 లక్షల మంది ఇంటి నుంచే ఓటు వేశారు.



- అతినీలలోహిత కిరణాల్ని వెలువరిస్తున్న సూర్యుడిని ఆదిత్య ఎల్-1లోని టెలిస్కోప్ ఫొటోలు తీసి, భూమిపైకి పంపింది.
- వక్ఫ్ చట్టం-1995ను రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఎంపీ హర్నాథ్ సింగ్ యాదవ్ రాజ్యసభలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు.
- ప్రముఖ కన్నడ నటి లీలావతి (85) శుక్రవారం కన్నుమూశారు. ఆమె 600కుపైగా కన్నడ, తమిళం, తెలుగు సినిమాల్లో నటించారు
- తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం అసెంబ్లీ ఎన్నికల సమయంలో రూ.1000 కోట్ల ఎలక్టోరల్ బాండ్ల అమ్ముడుపోయాయి.
- పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణ మూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు పడింది.
- మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ నాయకుడు లాల్‌దు హోమా సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తె వీణతోపాటు మరికొందరు రాజకీయ నాయకులకురాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీచేసింది.
- అస్సాం మయన్మార్‌లో భాగమని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టుకు తెలిపారు.
- స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-1 పరీక్షను భారత్ విజయవంతంగా నిర్వహించింది.
- చెరకు నుంచి ఇథనాల్ తయారీపై కేంద్రం నిషేధం విధించింది.
- అండమాన్ నికోబార్ దీవులకు 139 కిలోమీటర్ల దూరంలో ఉన్న నార్కొండమ్ ద్వీపం సమీపంలో సెడిమెంటరీ బేసిన్‌లో గ్యాస్, చమురు నిక్షేపాలను గుర్తించారు.
- ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఐదోసారి చోటు దక్కించుకున్నారు.
- దేశంలోనే తొలి మహిళా ఏడీసీ(ఎయిడ్ డీ క్యాంప్)గా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన అధికారిణి మనీశా పాధీ నియమితులయ్యారు.
- గుజరాత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన గార్బా నృత్యం యునెస్కో సాంస్కృతిక వారసత్వ సంపద జాబితాలో చోటు దక్కించుకుంది.
- అత్యంత సురక్షితమైన నగరంగా కోల్‌కతా వరుసగా మూడవసారి నిలిచింది.
- ఆప్ ఎంపీ రాఘవ చద్దాపై విధించిన సస్పెన్షన్‌ను రాజ్యసభ ఎత్తివేసింది.
- దేశంలోనే అతిపెద్ద సర్వేనౌక ఐఎన్ఎస్ సంధాయక్ భారత నౌకాదళంలో చేరింది.
- ఐజ్వాల్ ఈస్ట్-1 స్థానం నుంచి పోటీ చేసిన మిజోరం సీఎం జోరమతంగ ఓటమి పాలయ్యారు.
- చత్తీస్‌ఘఢ్ డిప్యూటీ సీఎం సింగ్ డియో 94 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు
- గుజరాత్ రాష్ట్రం ఈ ఏడాది కూడా లాకప్‌డెత్‌లలో మొదటిస్థానంలో నిలిచింది.






### తెలంగాణ రాష్ట్రం- మంత్రులు- శాఖలు

- రేవంత్ రెడ్డి- ముఖ్యమంత్రి, మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు
- భట్టివిక్రమార్క- ఆర్థిక, విద్యుత్ శాఖ
- ఉత్తమ్‌కుమార్ రెడ్డి- నీటిపారుదల, పౌరసరఫరాలు
- శ్రీధర్‌బాబు- ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు
- దామోదర రాజనర్సింహ- వైద్య, ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ
- తుమ్మల నాగేశ్వరరావు- వ్యవసాయం, చేనేత శాఖ
- జూపల్లి కృష్ణారావు- ఎక్సైజ్, పర్యాటక శాఖ
- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి- రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ
- పొన్నం ప్రభాకర్- రవాణా, బీసీ సంక్షేమం
- సీతక్క- మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్
- కొండా సురేఖ- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ

## రాష్ట్రీయం

- తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్ర మార్క ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బ రుద్దీన్ ఒవైసీ నూతన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు.
- ములుగులో సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎన్నికయ్యారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే మరో పథకాన్ని ప్రారంభించారు.




- దక్షిణ మధ్య రైల్వే విద్యుత్ పొదుపు అంశాల్లో ఏడు నేషనల్ ఎనర్జి కన్జర్వేషన్ అవార్డులు అందుకుంది.
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని జ్యోతిబాఫూలే ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్‌ను ప్రారంభించారు.
- తెలంగాణ సహా 5 రాష్ట్రాల శాసనసభలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 78 మంది మహిళలు ఎన్నికయ్యారు.
- హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అకంపేటను రెవెన్యూ గ్రామంగా మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.
- కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేటకు చెందిన రామచంద్రారెడ్డి జాతీయ స్థాయి ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు.
- నేషనల్‌జియోఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్జీఆర్ఐ) సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ లబానీ రే.. 'ఐజీయూ-అనీతల్వానీ'స్మారకపురస్కారం అందుకొన్నారు.
- హైదరాబాద్ సురక్షితమైన నగరంగా దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.
- ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరంలోని గుండ్లకమ్మ రిజర్వాయర్ రెండో గేటు కొట్టుకు పోయింది. ఏడాది క్రితం ఒక గేటు కొట్టుకుపోగా, ప్రస్తుతం తుఫానుతో మరో గేటు కొట్టుకుపోయింది
- తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) పదేండ్ల పాటు అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదా కల్పించింది
- నేవీ డే సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్‌లో భారత నౌకదళ వాయు విభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి.
- మిగ్‌జాం తుఫాన్ బాపట్ల సమీపంలో తీరం దాటింది.

తుఫానులకు పేర్లు పెట్టాలనే నిర్ణయాన్ని 2000 సంవత్సరంలో ఒమన్‌లోని మస్కట్‌లో జరిగిన వరల్డ్ మెటీరోలాజికల్ ఆర్గనైజేషన్ సదస్సులో హిందూ మహాసముద్రంలోని 8 భాగస్వామ్య దేశాలు తీసుకున్నాయి. అవి 1)బంగ్లాదేశ్ 2) ఇండియా 3) మాల్దీవులు 4) మయన్మార్ 5) ఒమన్ 6) పాకిస్తాన్ 7) శ్రీలంక 8) థాయ్‌లాండ్ తర్వాత ఇరాన్, ఖతార్, సౌదీ అరేబియా, యెమెన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేరడంతో మొత్తం దేశాల సంఖ్య 13కు చేరింది. ఆంగ్ల అక్షరాల ఆధారంగా మొదటి తుఫానుకు జాబితాలోని మొదటి దేశం హిందూ మహాసముద్రంలో ఏర్పడే తుఫానులకు నామకరణం చేస్తుంది. తరువాత వచ్చే సంవత్సరాలలో తుఫానులకు ఆంగ్ల అక్షర క్రమంలో తరువాతి దేశాలు నామకరణ బాధ్యతను చేపడతాయి.